కర్నూలు | నంద్యాల వార్త

15 జనవరి 2026 గురువారం పేజీలు 4

కైలాస వాహనంపై విహరించిన.. ఆదిదంపతులు

శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 14, ప్రభాతవార్త :
శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మూడవ రోజు నా బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, పారాయణలు చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలను ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదేవిధంగా సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడింది. ఈసేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో కైలాసవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం వైభవంగా జరిపించబడింది. గ్రామోత్సవములో శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు దంపతులు అధికారులు, ధర్మకర్త మండలి సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామోత్సవంలో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను భక్తులను ఆకట్టుకున్నాయి.

శ్రీశైలంలో సాంప్రదాయబద్ధంగా..
భోగి మంటలు..!

శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 14, ప్రభాతవార్త.
సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం బుధవారం నాడు వేకువజామున భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధి కారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి.రమణ, ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, పలువురు అర్చకస్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండి తులు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి భోగిమంటలు వేయబడ్డాయి. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది. ఈ భోగి మంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా

బిజెపి జండా సాక్షిగా..భూకబ్జా..!

: బిజెపి జెండా పాతి కబ్జా చేసిన బిజెపి నాయకులు
: 60 అడుగుల రోడ్డకు బిజెపి జండా కలర్ తో రాళ్లను పాతిన నేతలు.

ఆదోని క్రైమ్ జనవరి 14 ప్రభాతవార్త :
ఆదోని పట్టణంలో బిజెపి పార్టీ నాయకులు మెహబూబ్ భాష, రఘు గౌడ్, భూమి రికార్డులపై అవగాహన లేదు.. కానీ చేతిలో పార్టీ జెండా ఉంది కదా అని ప్రభుత్వ స్థలాల్లో పార్టీ జెండా పాతేస్తామంటే కుదరదని ఆదోని ప్రజలు మండిపడుతున్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామనే నెపంతో కొందరు స్థానిక బీజేపీ నాయకులు కబ్జాలకు తెరలేపారు.. ఇప్పుడు సొంత పార్టీకే తలనొప్పిగా మారింది. పట్టణంలోని కొత్త బైపాస్ లో ప్రైవేట్ ల్యాండ్ సర్వే నంబర్ 209 ఏ లో 2011లో ప్లాట్లుగా ఒక ఎకరా 91 ఒక సెంట్లు వెంచర్ వేసి అనుమతులు తీసుకున్నారు. ఈ మధ్యకాలంలో భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో బిజెపి నాయకులు తెలివి తెల్లారినట్టే ఉంది వెంచర్కు ఆనుకొని 210 సర్వే నంబర్ 60 రోడ్ హై టెన్షన్ ఎలక్ట్రికల్ వైర్లు వెళ్లడంతో 20 సర్వీస్ రోడ్డు అని ప్రైవేట్ వెంచర్ ఓనర్ తెలిపారు. బిజెపి నాయకులు చెప్పిన వినకుండా రాళ్లను పాతారు అక్కడకు వెళ్లిన ప్లాట్లకు సంబంధించిన ప్రజలుమండిపడ్డారు , ఏకంగా బీజేపీ జెండాను , రాళ్ళను పాతేసి ఇది తమ పర్యవేక్షణలో ఉందని హడావుడి చేసిన నాయకులు. అయితే, ఈ లబ్ధిదారులు అక్కడికి చేరుకుని తమ ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల వాదనను తిప్పికొడుతూ, తమ వద్ద ఉన్న పక్కా డాక్యుమెంట్లు వారికి చూపించారు. లబ్ధిదారుల దగ్గర ఉన్న ఆధారాలు చూసిన సదరు నాయకులకు నోట మాట రాలేదు. దీంతో "పొరపాటు అయ్యింది" అని నీళ్లు నములుతూ అక్కడి నుంచి మెల్లగా జారుకున్నారు. ఇలా ఎంతమంది విషయంలో ఈ తరహా అక్రమణ్ణ ప్రయత్నాలు చేస్తున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల క్షేత్రస్థాయిలో పార్టీకి తీవ్రమైన చెడ్డపేరు వస్తోందని, నిబద్ధతతో పనిచేసే సొంత పార్టీ నాయకులే బహిరంగంగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అశాంతిని రేకెత్తిస్తూ, అవగాహన లేకుండా అల్చల్ చేస్తున్న ఇలాంటి వారిపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మరియు పార్టీ అధిష్టానం కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

సంక్రాంతి..లక్ష్మీ..!

మూడు రోజుల ముచ్చటైన పండుగ.. సంక్రాంతి

రైతులు తాము పండించిన ధాన్యం ఇంటికి తరలించిన సమయం ఇంటింటా లక్ష్మీదేవి తాండవిస్తుంది ధనిక పేద ప్రజల ఇళ్లల్లో ఈ చలికాలంలో వసంతాలు పూసే సమయం ఆడపడుచులు ఇళ్ళ ముందు ముచ్చటగా ముగ్గులు తీర్చి గొబ్బెమ్మలు ఆవు పేడతో చేసి తమ ఇంట్లోని నవధాన్యాలు, రేగు పళ్ళు, పిండికొమ్మలు, గరికపోస లతో ఇంటి గడపల ముందు పెట్టడమే కాకుండా తెల్లవారు జామునే భోగి మంటలు ఇంటి ముందు వేసి చలి కాచుకుంటూ భోగ భాగ్యాల భోగిపండుగ చూడము చ్చటగా ఉంటుంది..

నంద్యాల, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి

సంక్రాంతి పండుగకు ఇంటిల్లిపాది తలంటు స్నానాలు చేసి.. లక్ష్మీ పూజలు చేస్తారు.. ఈ పండుగ మూడు రోజులు ఇంటి ఇల్లాలు పిండివంటలు, గారెలు, బూరెలు, లడ్డూలు, తీయని పరువన్నం చేస్తారు.. ఇంటిల్లిపాది ఒకేదగ్గర కూర్చొని భుజిస్తారు కన్నుల పండుగగా భోగిపండుగ జరిపుకున్నా కమరునాడు ఉదయం సంక్రాంతి లక్ష్మీతో ఇల్లంతా కళకళలాడేట్లు ఇంటిముందు కళ్ళాపి చల్లి రథం ముగ్గులు వేసి లక్ష్మీ నారాయణలును ఆహ్వానిస్తున్నట్లుగా.. ఇల్లాలు మంగళహారతులు పట్టి భర్తకు, పిల్లలకు సున్నితంగా కుంకుమ గంధాలు పెట్టి భక్తి గీతాలు ఆలపిస్తారు.. ఇంటిపెద్ద నాన్నగారు, తాత తమ పంట పొలాల ముందు పెట్టుకున్న దేవుని రాతి శిల్పం ముందు కోడిపుంజును బలియిచ్చి ఆ రక్తం కలిపిన పసుపు అన్నం పొలాలపై పొలిచల్లుతారు.. ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో వెలిగిపోవాలని దేవుడిని ప్రార్థిస్తారు. కళకళలతో ఇంట్లోని వారంతా భోజనాలు, వంటకాలు ఆరగించి సంక్రాంతి సంబరాలు జరుపుకుంటారు. ఆంధ్రలో కోడిపందాలు బెట్టులు కట్టి మరీ ఆడుతారు. ఇది ఈ రోజుల్లో విపరీతంగా మోజులు అయ్యాయి, విపరీత పోకడలు పోతోంది తగదు ఇల్లు ఒళ్ళు గుల్ల..కొందరు వ్రతాలు, నోములు బ్రాహ్మణులను పిలిచి తమ తమ ఇళ్ళల్లో దీక్షలతో జరుపుకుంటారు. సంక్రాంతి లక్ష్మీ రావమ్మా, సౌభాగ్య లక్ష్మీ.. రావమ్మా.. కనుమ గోవులను అలంకరించి పూజించి మీరు కష్టించనిదే మాకు బువ్వ నోట్లోకి రాదమ్మా మీరు శివపార్వతులు మాకు అని తలుచుకుంటూ మంగళహారతులు పట్టి గోవుల కాళ్ళకు ఇంటిల్లిపాది దణ్ణం పెట్టుకోవడం విశేషం.. కుటుంబాలు తమకు కలిగిన కొలది నిరుపేదలు, అన్నార్తులకు దానధర్మాలు చేస్తారు హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ళు బుడబుక్కుల వాళ్ళు, పులివేశగాళ్ళు తమ శరీరాలను అలంకరణ చేసుకుని పండుగను ద్విగుణీకృతం చేసే గొప్ప విషయం.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపకపోతే.. ఉద్యమం తీవ్రతరం చేస్తాం

కర్నూలు అర్బన్ జనవరి 14 ప్రభాతవార్త :
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తన నివాసం వద్ద వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భోగి పండుగ సందర్భంగా భోగి మంటలలో పీ.పీ.పీ బి.వీ. కాపీలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు విద్య వైద్యం అందుబాటులోకి తేవాలన్న ఒక మంచి ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన ఆధునిక దేవాలయాలను పీపీపీ పద్ధతిలో అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు, మెడికల్ కాలేజీలను

ప్రైవేటీకరించడం అంటే దానికి అనుసంధానంగా ఏర్పడే బోధనాసుపత్రులను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం కిందకే వస్తుంది. పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసింది, దీనిని ఎంత మాత్రం సహించే ప్రసక్తే లేదు ప్రైవేటీకరణ ఆపకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారువైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేద విద్యార్థులకు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకొచ్చారు. 5 మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకొచ్చి వైద్య విద్య కు పెద్ద పీట వేశారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలలను 5 వేల కోట్ల ఖర్చు చేస్తే పూర్తి అవుతుంది. వాటిని పూర్తిగా చేయకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలని వారు మనస్సు మారాలని కోరుతున్నాం అని కాటసాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కార్పొరేటర్లు మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కల్లూరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి నాడు.. నేడు..
మూడు రోజుల పండుగ

హాసినాబీ ని సన్మానించిన టి జీ వేంకటేష్.

కర్నూలు సీటీ జనవరి 14 ప్రభాతవార్త :
సంక్రాంతి పండుగ రోజున టిజీవీ కళాక్షేత్రం కర్నూలులో నిర్వహించిన సంక్రాంతి కవి సమ్మేళనంలో సంక్రాంతి వైభవం గురించి కవితాగానం చేసి మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేశ్ గారి మన్ననలను పొంది సన్మానం అందుకున్న నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరుగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి. హసీనా బి ఎస్ జిటి వారిని కార్యక్రమంలో సభాధ్యక్షులు. కళారత్న పత్తి ఓబులయ్య కన్వీనర్ డా .ఏం.హరికిషన్ కార్యదర్శి యాగంటేశ్వర్ 60 మంది కవులు కవయిత్రులు పాల్గొని అభినందించారు.

సంక్రాంతి వైభవం గురించి కవితాగానం :
సంక్రాంతి నాడు నేడుమూడు రోజుల పండుగ ముత్యాల ముగ్గులతో ముచ్చట గొలిపే పండు గభోగ భాగ్యాలను అందించే భోగి ఐక్యతకు ప్రతిబింబం సంక్రాంతి మన జీవితాల్లో నింపును కాంతి ప్రకృతి పై ప్రేమను పశువుల పై అనురాగమునకు సంకేతం కనుమ.. సంక్రాంతి నాడు. షాపింగ్, క్యాటరింగ్, ప్లాస్టిక్ ప్లేట్స్ భోజనాలు. అంతా యాంత్రికంగా మారిపో యింది బంధాలు బీటలు బారాయి అహపు అడ్డు గోడలు బలం పుంజుకున్నాయి. మమతలు మసబారుతున్నాయి. ప్రేమా ఆప్యాయతలు కరువవుతున్నాయి విల్లా, అపార్ట్మెంట్ జీవితాల్లో సంక్రాంతి లోపల బాధ పైకి ఆనందాన్ని నటిస్తూ సాగిపోతున్నది. రైతు కష్టం తెలియకున్నది ఎవరికీ పట్టుకున్నది రైతు పండగ మరి. పశువుల మీద ప్రేమను ప్లాస్టిక్ వాడకం తగ్గించి చూపండి. మొక్కలను పెంచి ప్రకృతి పై ప్రేమను చాటండి. కుల మత భేదం లేక ఆనాటి పిలుపుల పరిమళంతో అందరి మనసులు పరిమళించాలి సోదర భావం, ఐక్యతా రాగం వినిపించాలి. భిన్నత్వంలో ఏకత్వం కనిపించాలి. మానవతను, స్నేహలతను పెంచి పోషించాలి. మనసు నుంచి చెడు ఆలోచనలు తొలగించి మంచి ఆలోచనలతో సాగిపోండి. ఏమంటారు. నాడు సంక్రాంతిని నేడు సంక్రాంతి గా రాబోయే సంక్రాంతిలో చూడాలని ఆశిస్తూ...

అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

సంక్రాంతికి కనిపించని.. చంద్రన్న కానుక..!

- సంక్రాంతికి గతంలో బెల్లం, నూనె, కందిపప్పు..
- నిరుడు లేదు..ఈ సారి కూడ నిరాశే..
- రేషన్ దుకాణాల్లో కనిపించని చంద్రన్న సంక్రాంతి కానుక సంచి..
- పండుగ వేళ పెరిగిన నిత్యావసర ధరలు..

"రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి గతంలో టీడీపీ ప్రభుతం సంక్రాంతి కానుక అందజేసేది.. ప్రతీ ఏటా సంక్రాంతి కానుక సరుకులు ఇస్తామని ఎన్నికల్లో హామి ఇచ్చిన విషయం తెలిసిందే.. కానీ అందుకు విరుద్ధంగా నిరుడు తొలి సంక్రాంతికి ప్రభుత్వం కానుక ఇవ్వలేదు.. రెండో సంవత్సరం అయినా సంక్రాంతి కానుక అందుతుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది.. ఇక సంక్రాంతి కానుకలేదని తేలిపోయింది.. జిల్లాలో ఉన్న రేషన్ దుకాణాలన్నీ బియ్యం మాత్రమే అందిస్తున్నాయి.. కందిపప్పు కూడా నిలిపివేయడంతోపేద, మధ్య తరగతి ప్రజలకు పండుగ వేళ అవస్థలు తప్పడం లేదు"..

కోసిగి, జనవరి 14, ప్రభాతవార్త :
సంక్రాంతి పండుగ అనగానే పిండి వంటలు ప్రధానంగా ఉంటాయి.. ఊరూ వాడా ఇదే పనిలో ఉంటారు.. పట్టణాల నుంచి పల్లెలకు వస్తున్నారు.. తెలుగు వారి పెద్ద పండుగ కావడంతో నిరుపేదలు సైతం అప్పు, సప్పు చేసి పండుగ జరుపుకోవడంఆనవాయితీ..అయితే గతంలో నుండి టీడీపీ ప్రభుత్వం ప్రతి సంక్రాంతికి చంద్రన్న కానుక కింద పప్పు, నూనె, బెల్లంతో పాటుపిండిని ఇస్తుండేది..దీంతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం కనిపించేంది.. కానీ ఈసారి టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాతసంక్రాంతి కానుక ఊసే కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు..

చంద్రన్న కానుక ఏదీ..?:
తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి అంటేనే పిండి వంటలు, కొత్త బట్టలు, బంధువుల సందడి..అయితే ఈ పండుగ వేళపేద వాడి ఇంటి ఆనందం నింపాల్సిన ప్రభుత్వం సంక్రాంతి కానుకను పక్కన పెట్టేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది..ఒకప్పుడు రేషన్ దుకాణాల వద్ద కిటకిటలాడిన పండుగ సందడి నేడు కరువైందని చెప్పవచ్చు.. గతంలో చంద్రన్న కానుక పేరుతోరేషన్ దుకాణాల ద్వారా బెల్లం, నూనె, కందిపప్పు, బియ్యం, గోధుమపిండి, ఇతర సరుకులు కలిపి ఓ సంచిలో నింపి పేదలకుఉచితంగా పంపిణీ చేసారు..రేషన్ దుకాణాల్లో చంద్రన్న సంక్రాంతి కానుక కింద ప్రతి సంచిలో కిలో గోధుమ పిండి, అరకిలోశనగపప్పు, అరకిలో బెల్లం, అరకిలో కందిపప్పు, అరలీటర్ పామాయిల్, 100 గ్రాముల నెయ్యిని కార్డుదారులకు అందించారు..
ఈ సంచిపై ముఖ్యమంత్రి..

• వివరాలు 2లో

గాలిపటాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

ఆళ్ళగడ్డ, జనవరి 14, ప్రభాతవార్త:
సంక్రాంతి సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎద్దుల పాపమ్మ కళాశాల మైదానం లో గాలిపటాలు ఎగురవేసే పోటీలు నిర్వహించారు. ఇందులో యువతీ యువకులు ఉత్సాహంగా 100 మందికిపైగా పాల్గొన్నారు. గాలిపటాలు ఎగురవేసే పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్ రాం

దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.7 వేలు, రెండవ బహుమతి రూ.6 వేలు, మూడవ బహుమతి రూ.4 వేలు, నాల్గవ బహుమతి రూ.2 వేలు, ఐదవ బహుమతి వేయ్యి రూపాయలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో చాలమంది పాల్గొనడం చాల సంతోషంగా ఉందని సంక్రాంతి పండుగన ఫ్యామిలితో కలిసి మీతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.8 లక్షలు మాయం..

: సైబర్ కేటుగాళ్ల ఖాతాలను హ్యాక్ ..

ఆదోని క్రైమ్ జనవరి 14 ప్రభాతవార్త :

ఆదోని మండలం బైచిగిరి గ్రామానికి చెందిన తిక్కస్వామి రైతు పొలం అమ్మిన డబ్బును ఆదోని పట్టణంలోని కరూర్ వైశ్య బ్యాంక్ ఖాతాలో జమ చేశాడు ఇదే అదునగా భావించిన సైబర్ నేరగాళ్లు ఖాతాదారుడి ఖాతా హ్యాక్ చేసి రూ.8 లక్షలు ఖాతా నుండి మాయమైన ఘటన కలకలం రేపింది. ఇటీవల తన పరిశీలనలో భారీ మొత్తంలో డబ్బు తగ్గినట్లు గుర్తించిన ఆయన వెంటనే బ్యాంకు అధికారులను ఆశ్రయించారు. సైబర్ మోసగాళ్లు డబ్బులు కాజేసినట్లు గమనించి, ఈ ఘటనపై బాధితుడు ఆదోని డిఎస్పి హేమలతకు ఫిర్యాదు చేశారు

ఘనంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

– క్రీడల్లో యువత రాణించాలి – టీడీపీ సీనియర్ నాయకులు ఈ.గోవింద్‌గౌడ్

హొళగుంద, జనవరి 14, ప్రభాతవార్త; సంక్రాంతి పండగ సందర్భంగా టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్ సహకారంతో యువ నాయుడు ఈ.రాజేంద్రగౌడ్ ఆధ్వర్యంలో హెచ్‌పీఎల్ హొళగుంద ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ మారుతి, యువ నాయకులు రాజేంద్రగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, భువనేష్‌గౌడ్, వీరన్నగౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు ముల్లా మోహన్, జనసేన కన్వీనర్ అశశ్, సిద్ధప్ప, మలిల , తిక్కస్వామి, షాలిఅమాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు ఈ.గోవింద్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో యువత రాణించాలన్నారు. యువకులు గెలుపు ఓటములతో కాకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందే విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు ఈ గోవింద్‌గౌడ్ అందించనున్నారు.

నిరుపేదలకు అన్నదానం

– మహిళలకు చీరలు పంపిణీ..

వెల్దుర్తి, జనవరి 14, ప్రభాతవార్త : రాయలసీమ రత్నం బిరుదాంకితుడు, రంగస్థల నటుడు, వాల్మీకి నేత కీరి ్తశేషులు వెల్దుర్తి వెంకటనర్సు నాయుడు కుమారుడు విజయ సింహా నాయుడు జయంతిని అతని భార్య శ్రీమతి అరుణ, కుటుంబసభ్యులు నిర్వహించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరి సింహానాయుడు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నారాయణరెడ్డినగర్‌లో నివాసముంటున్న నిరుపేదలకు అన్నదానం చేసి వారి కడుపు నింపారు. మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ ఆ మహానీయుని కుటుంబసభ్యులు నిరుపేదలకు సహాయసహకారాలు అందించడంలో సదా ముందుండేవారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏజీపీ అడ్డగాళ్ళను పరామర్శించిన జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) అడ్డగాళ్ళ వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడి గాయపడ్డారు. ఈప్రమాదంలో ఆయన చేయ్యి ఫ్రాక్చర్ కావడంతో ప్రస్తుతం ఆయన బైర్మల్ స్ట్రీట్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాస్యుక్యూటర్ మిట్నాల రాజేశ్వర్‌రెడ్డిలు బుధవారం వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు.

బోగిమంటల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జీవో ప్రతులు

వెల్దుర్తి, జనవరి 14, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ . జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథ కాన్ని పాతపద్ధతిలోనే కొనసాగించాలని, నూత నంగా తీసుకువచ్చిన విబిజిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీవో ప్రతులను బుధవారం బోగిమంటల్లో వేశారు. సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ, సహాయకార్యదర్శి చిన్న మాదులు, వ్యవసాయ కార్మికసంఘం మండల నాయకులు పశువుల మద్దయ్య, యాకోబు, రైతుసంఘం నాయకులు డి.రాజు, మహిళలు పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న వెల్దుర్తి యువకుడు

వెల్దుర్తి, జనవరి 14, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణానికి చెందిన యువకుడు లక్ష్మీకాంతరెడ్డి రోజువారి లాగే రామళ్లకోట రోడ్డులో జాగింగ్ వెళ్లగా బుధవారం తెల్లవారుజామున రోడ్డుపై ఒక సెల్‌ఫోన్ దొరికింది. ఆ సెల్‌ఫోన్‌ను అతను వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై ఆనంద్‌రెడ్డికి అందించాడు. ఇంతలో ఫోన్ పొగొట్టుకున్న బొమ్మిరెడ్డిపల్లి వాసి వెంకటరమణ ఆ సెల్‌ఫోన్‌కు మరో ఫోన్‌తో కాల్ చేశాడు. దీంతో ఏఎస్సై సెల్‌ఫోన్‌కు సంబంధించిన పత్రాలు తీసుకొని వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు రమ్మనగా అతను వచ్చి తగు పత్రాలు చూపించాడు. ఆ సెల్‌ఫోన్‌ను ఏఎస్సై యువకునితో కలిసి బాధితునికి అందించారు. బాధితుడు తన సెల్‌ఫోన్‌ను తనకు ఇచ్చినందుకు యువకునికి కృతజ్ఞతలు తెలిపాడు.

మిన్నంటిన భోగి సంబరాలు

బనగానపల్లె జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ భోగి రోజున భోగి సంబరాలు మిన్నంటాయి. పల్లెలు పట్టణాల్లో రైతుల కుటుంబాలు, ఉద్యోగులు యువకులు భోగి పండుగను నిర్వహించారు. బనగానపల్లె లో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య భోగి సంబరాలు మిన్నంటాయి. భోగి పండుగ లో వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు తనం ఉట్టిపడే విధంగా భోగి కార్యక్రమం లో పాల్గొన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ యువత పాల్గొన్నారు ఈ సందర్భంగా ఓబుళరెడ్డి బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామి కళ్యాణోత్సవం

ఆదోనిలీగల్, జనవరి 14, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాసం చివరి రోజున గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవారికి జలాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహర్‌రావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వేమన పోస్టర్‌ను విడుదల చేసిన ఎర్రబోతుల

కొలిమిగుండ్ల, జనవరి 14, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో బుధవారం యోగి వేమన భగవాన్ ఊరేగింపు వేడుకల పోస్టర్‌ను ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం కర్నూలులో జరిగే వేగి వేమన జయంతి వేడుకలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశ్రీశ్రీఆచార్య ప్రభోదానంద యోగీశ్వర్లు ఆశీస్సులతో కర్నూలు పట్టణంలో జనవరి 19న యోగి వేమన జయంతి సందర్భంగా వేమన చిత్రపటాన్ని అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం త్రైతసిద్ధాంత ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో జరుగును. ఈకార్యక్రమంలో టిఎన్ నాయుడు, పి రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, పి బాలు, బాబు, రవి, మద్దిలేటి, విఆర్వో ప్రసాద్‌రెడ్డి, పి మనోహర్‌రెడ్డి, ఎం శివరామిరెడ్డి పాల్గొన్నారు.

సంక్రాంతికి కనిపించని.. చంద్రన్న కానుక..!

(మొదటి పేజీ తరువాయి) : చంద్రబాబునాయుడు ఫోటోతో పాటు పౌరసరఫరాల మంత్రి ఫోటోను సంక్రాంతి కానుకలను ప్రింట్‌వేసి ఇచ్చేవారు.. అంతేకాక క్రిస్మస్ కానుక కింద కూడా ఈ సరుకులనే క్రైస్తవులకు అందించేవారు.. ఇక ముస్లింలకైతే రంజాన్‌తోఫా కింద 5 కిలోల గోధుమపిండి, కిలో సేమియా, రెండు కిలోల పంచదార, 100 గ్రాముల నెయ్యితో తోఫా కిట్లను ఉచితంగా అందజేసారు. అయితే 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీటిని నిలిపి వేసి పేదలపొట్టకొట్టారు..తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చింది.. ఇచ్చిన పండుగ కానుక హామీ మేరకు సంక్రాంతి కానుక అందుతుందనిఆశించారు..టీడీపీ ప్రభుత్వంలోనే తెలుగు పండుగలను ప్రతి ఒక్కరు సంతోషాల మధ్య చేసుకునేవారు..

ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాలు:– తెలుగువారి లోగిళ్లలో సంక్రాంతి శోభ మొదలైనప్పటికీ మార్కెటుకు వెళ్లితే మాత్రం సామాన్యుడి గుండే గుభేల్ మంటోంది..గత ఏడాదితో పోలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు 20 నుండి 40 శాతం వరకు పెరగడంతో పండుగ సరదాను తగ్గించేస్తోంది..సంక్రాంతి పిండి వంటలకు ప్రధానంగా కావాల్సిన సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. వేరుశనగ లేదా పామాయిల్ ధరలు లీటర్‌కు రూ.20 నుంచి రూ.30లు పెరిగాయి..గతంలో రూ.120 ఉన్న కిలో పప్పు ఇప్పుడు నాణ్యతను బట్టి రూ.180లుదాటేసింది.. అరిసెలు, పరమాన్నానికి వాడే బెల్లం ధరలు కూడా భారీగా పెరిగాయి. పండుగ వేళ కనీసం కందిపప్పు అయినారాయితీపై ఇస్తారని ఆశించిన రాష్ట్ర ప్రజలకు నిరాశే మిగిలింది..

కెసికెనాల్‌లో లభ్యమైన మృతదేహం లింగాల వాసిగా గుర్తింపు

పాములపాడు, జనవరి 14, ప్రభాతవార్తః ఈనెల 13న పాములపాడు వద్ద కెసికెనాల్‌లో లభ్యమైన మృతదేహం పాములపాడు మండలం లింగాలవాసిగా గుర్తించినట్లు పాలములపాడు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు మృతుని వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారం లింగాల గ్రామానికి చెందిన ఎన్ చిన్నస్వాములుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇతను గత తొమ్మిది నెలల క్రితం తన భార్య పుట్టింటికి వెళ్లిందని అక్కడక్కడ పనిచేస్తు బ్రతుకుతూ మద్యం సేవిస్తు జీవించేవాడు. మద్యం సేవించి ప్రమాదవశాత్తు కెసికెనాల్ పడి మృతిచెంది వుండవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారని ఏవరిపైనా ఎలాంటి అనుమానం లేదని భార్య మహేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

పాములపాడు, జనవరి 14, ప్రభాతవార్తః పాములపాడు మండలం రుద్రవరం గ్రామాలో టీడీపీ నాయకులు ఉశేన్ బాష ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి సందర ్భంగా ముగ్గుల పోటీలు నిర్వ హించారు. ముగ్గుల పోటీలకు మహిళలు ఎంతో అసక్తిగా ఉత్సాహాన్ని చూపి పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి శివమ్మకు, రెండవ బహుమతి విజయమ్మ, మూడవ బహుమతి లావణ్య, నాల్గవ బహుమతి స్పందనకు వివిధ రకాల బహుమతులు కుక్కర్లు, హాట్ బాక్సులు ప్రధానం చేశారు. సర్పంచ్ రామస్వామి, మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, ఉశేన్ బాష, గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయం

– ఎస్ఐ తిరుపాలు

పాములపాడు, జనవరి 14, ప్రభాతవార్తః పాములపాడు మండలం లింగాల గ్రామంలో యూత్ ఆద్వర్యంలో కర్నూలు అక్షయ బ్లడ్ బ్యాంకుకు యువకులు దాదాపు 32 మంది బ్లడ్ డోనేషన్ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాములపాడు ఎస్ఐ తిరుపాలు హాజరయి బ ్లడ్ డోనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ నేటి సమాజంలో రక్తదానం చేయడం వేలకట్టలేనిదన్నారు. రక్తదానంతో నిండుప్రాణాలు కాపాడవచ్చని యువత ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. లింగాల యూత్‌ను ఆయన హృదపూర్వకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్‌రెడ్డి, యూత్ అర్గనైజర్స్ ఆశోక్, శంకర్, నవీన్‌కుమార్‌గౌడ్, లింగాల యూత్ పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో నెయ్యాభిషేకం

కొలిమిగుండ్ల, జనవరి 14, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం మకరజ్యోతి సందర ్భంగా అయ్యప్ప భక్తులు నెయ్యాభిషేకంలో పాల్గొని భక్తులందరు విజయవంతం చేశారు. ఇందుకు అయ్యప్ప సేవా సమితి సంఘం ప్రసాద్‌రెడ్డి, జయ నాయక్, గురుస్వామి, జయరాం, నాగరాజు భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి ఘనంగా నెయ్యాభిషేకం నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అని భక్తులు అయ్యప్ప పాటలు పాడుతూ అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కలుగోట్లలో వాలీబాల్ పోటీలు

– విజేతగా నిలిచిన వంశీ జట్టు..

వెల్దుర్తి, జనవరి 14, ప్రభాతవార్త : మండలంలోని కలుగోట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రెడ్డిపోగు మహేష్ జ్ఞాపకార్థం బుధవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గత రెండు రోజులుగా జరిగిన పోటీలలో ఇదే గ్రామానికి చెందిన వంశీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.5వేలు దక్కించుకుంది. గోపాల్ జట్టు రెండో సానంలో నిలిచి రూ.3వేలు నగదు గెలుచుకుంది. ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ సుకుమార్, నిర్వాహకులు నాగరాజు, శివరాజు, సురేంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.

బాలుడిని ఢీకొట్టిన స్కూటర్

– బాలుడికి తీవ్ర గాయాలు – ఆసుపత్రికి తరలింపు

మంత్రాలయం, జనవరి 14, ప్రభాతవార్త; మండలంలోని మాధవరం గ్రామంలో ఓ బాలుడిని స్కూటర్ బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో బాలుడికి తీవ్ర గాయాలు కాగా వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం సింధనూరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు స్కూటర్‌పై మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మాధవరం వద్ద వెళ్తున్న సమయంలో గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి కుమారుడు రాహుల్‌ను వీరు బలంగా ఢీకొట్టారు. ఈ సంఘటనలో రాహుల్ కాలు విరిగింది. రాహుల్‌ను మెరుగైన వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

చెర్లకొత్తూరులో గుండెపోటుతో తెదేపా కార్యకర్త మృతి

వెల్దుర్తి, జనవరి14, ప్రభాతవార్త మండలంలోని చెర్లకొత్తూరు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త కోల మద్దిలేటి మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా తెదేపా నాయకులు చెర్లకొత్తూరు పుల్లయ్య బుధవారం మద్దిలేటి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చులకు తన వంతుగా రూ.5వేల రుపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. పుల్లయ్య మాట్లాడుతూ మృతుని కుటుంబానికి తెదేపా అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

టీఎన్ టియూసి క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి : కర్నూలు జిల్లా డిఎంహెచ్ ఓ కార్యాలయం నందు జిల్లా వైద్యాధికారి ఎల్ భాస్కర్ ద్వారా కర్నూలు జిల్లా టీఎన్ టి యూ సి క్యాలెండర్ ను ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా టీఎన్ టియూ సి రాష్ట్ర అధ్యక్షులు యం. నాగరాజు హాజరు అయి కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీఎన్ టి యూ సి జిల్లా ప్రసిడెంట్ మాధవ రాజు, జిల్లా సెక్రటరీ మక్బూల్ సాహెబ్ , కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జిసిరాముడు, జిల్లా మహిళా చైర్మన్ రోజ్ ప్రసన్న టీఎన్ టి యూ సి రాష్ట్ర నాయకులు మద్దిలేటి, చంద్రశేఖర్ కర్నూలు , వైస్ ప్రెసిడెంట్ ఎమ్ .వెంకటస్వామి, సుబ్బయ్య, ఉస్మాన్ జాయింట్ సెక్రటరీ సుంకన్న, జయకుమార్, సాయి కుమార్, కిరణ్ సింగ్ , మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది.

ఉమామహేశ్వరునికి సిసి కెమెరా పరికరాలు వితరణ

బనగానపల్లె, జనవరి 14, ప్రభాతవార్త : కెనరా బ్యాంకు బనగానపల్లె శాఖ మేనేజర్ అంకన్న సిబ్బంది బుధవారం మండలంలోని యాగంటి లో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానమునకు సిసి కెమెరా వస్తువులైన (90 రోజుల నిల్వ కొరకు) 12టీబీ హార్డ్ డిస్క్, 32 ఛానల్ ఎన్ వి ఆర్, 50"టీవీ, 6యు నెట్వర్క్ రాక్ సహా మొత్తం సుమారు రూ.200000/ విలువ చేసే పరికరాలను వితరణ గా ఆలయ ఈఓ డి.పాండురంగా రెడ్డి కి మరియు ఆలయ చైర్మన్ బండి మోలీశ్వర్ రెడ్డి కి అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మ లు బ్యాంకు సిబ్బంది కి ఆలయ మర్యాదలతో ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి జ్ఞాపకం ను కీర్త ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ దేవేంద్ర శర్మ ప్రవీణ్ శర్మ ఆలయ సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా సంక్రాంతి భోగి వేడుకలు..

: తెల్లవారుజాము నుండే వేడుకలు ప్రారంభం..

: భోగి వేడుకల్లో పాల్గొన్న పలువురు టిడిపి వైసిపి నాయకులు..

పెద్దకడబూరు, జనవరి 14, ప్రభాతవార్త : మండల ప్రజలు సంక్రాంతి పండుగ భోగి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు బుధవారం తెల్లవారుజాము నుండి భోగి వేడుకల్లో ప్రజలు మరియు టిడిపి వైసిపి కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ప్రజాసంఘాల నాయకులు కొత్త బట్టలు ధరించి భోగి మంటలు కాలుస్తూ వేడుకల్లో పాల్గొన్నారు ఈ భోగి వేడుకల ద్వారా మీ ఇంట భోగ భాగ్యాలు తీసుకురావాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు పల్లెల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఎక్కడో దూర ప్రాంతంలో ఉన్న వారంతా సొంత గ్రామాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు ఆయా గ్రామాల్లో మహిళలు వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి మండలంలో పెద్దకడబూరు దొడ్డి మేకల హెచ్ మురవని చిన్న తుంబలం బసలదొడ్డి నౌలేకల్ మేకడోనా చిన్నకడబూరు ముచ్చిగిరి కంబలదిన్నె జాలవాడి కంబదహాల్ హనుమాపురం గంగులపాడు రాగి మాన్ దొడ్డి తదితర గ్రామాల్లో భోగి వేడుకలు ప్రజల ఘనంగా జరుపుకున్నారు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

భోగిమంటల్లో ఉపాధి హామీ కొత్త బిల్లు

ఆదోని విద్య, డిసెంబర్ 14, ప్రభాతవార్త : ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థలం లో తెచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) పేరుతో తెచ్చిన కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలో భోగి సందర్భంగా ఎన్డీఏ కొత్త బిల్లు గ్రామీణ్ ప్రతులను భోగిమంటల్లో వేసి సిపిఐ ఆధ్వర్యంలో కాల్చివేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ లో పెట్టిన గ్రామం పథకం గ్రామ వ్యవసాయ కూలీల పాలిట శాపంగా మారిందని ఈ చట్టం వల్ల వికసిత్ గ్రామ స్వరాజ్యం కాదు వలసల గ్రామ స్వరాజ్యంగా మారుతుందని పాత చట్టం ప్రకారం వ్యవసాయ పనులు లేని కాలంలో ఉపాధి పనులు నిర్వహించేవారు అయితే కొత్త చట్టం ప్రకారం రైతులు పంట వేసే సమయం నుండి ఉపాధి హామీ పనులు అమలుకు గ్రామీణ్ పథకం అమలుచేస్తామని ప్రభుత్వం చెబుతుంది దీనివల్ల వ్యవసాయ కూలీలకు మరియు రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు వ్యవసాయ పనులు జరుగుతున్న కాలంలో రైతులకు కూలీలు దొరక్క ఇబ్బంది పడాల్సి వస్తుందని అలాగే వ్యవసాయ కూలీలు కూడా ఉపాధి హామీ పొందలేరని ఆయన అన్నారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కొంతలో కొంతైనా వ్యవసాయ కూలీలకు పనులు దొరికేవి ఈ కొత్త చట్టంలో పేరుకే 125 రోజులు పని కల్పిస్తామని ఉన్న వ్యవసాయ కూలీలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చకూడదని అలాగే నరేగా ద్వారా విడుదలయ్యే నిధులు కేంద్రం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం భరించేది ఈ కొత్త చట్టం వల్ల కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు సమకూర్చాల్సి ఉందని ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి అయ్యే 40 శాతం నిధులు సమకూర్చడం సాధ్యం కాని పని అని సుదర్శన్ అన్నారు మండల సిపిఐ కార్యదర్శి కన్నబాబురాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకం నీరుగారిపోయిందని కొత్త జాబ్ కార్డులు ఇవ్వాల్సి ఉన్న ఉన్న వాటిలోనే దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 18.63 లక్షల జాబ్ కార్డులను తొలగించారని గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిరుద్యోగం నానాటికి పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొత్త బిల్లు వ్యవసాయ కూలీల పాలిట పెద్ద శాపంగా మారిందని తీయబడ్డారు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బి.గోపాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 7.5 కోట్ల కుటుంబాలకు జాబ్ కార్డులకు కేంద్ర ప్రభుత్వం చిల్లు పెట్టిందని మరోవైపు లేబర్ కాంపోనెంట్ కింద నాలుగు నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించడం లేదని ఇంకోవైపు గతంలో చేసిన పనులకు కూడా సకాలంలో రైతులకు కూలీలు చెల్లించడం లేదని డబ్బుల కోసం నెలలు తరబడి వ్యవసాయ కూలీలు పడిగాపులు పడాల్సి వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కరెంటు ఈరన్న గుడిసె ఈరన్న వ్యవసాయ కూలీలు రైతులు పాల్గొన్నారు.

కొత్త చట్టపు జీవోలు భోగి మంటల్లో దగ్ధం

దేవనకొండ, జనవరి 14, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టానికి సవరణలు చేసి వీబీజీ రామ్ జీ పేరుతో చేసిన కొత్త చట్టం భవిష్యత్‌లో గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా పేదలకు అందని ద్రాక్షగా ఉంటుందని, చట్ట సవరణ పేదలపై దాడి లాంటిదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ అన్నారు. ఉపాధి హామీ పథకం చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారంనాడు భోగి సందర్భంగా మండలంలోని దేవనకొండ, కుంకనూరు, తెర్నెకల్ గ్రామాల్లో నూతన చట్టపు జీవోలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తి వేయాలన్న కుట్రలో భాగంగా జాతిపిత మహాత్మాగాంధీ పేరును మార్పు చేయడానికి పూను కుందన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహాత్మాగాంధీ పేరు తొలగిం చడంపై గాంధీపట్ల బీజేపీవైఖరి స్పష్టంగా తెలుస్తుం దన్నారు. ఇప్పటికైనా పాత చట్టాన్నే అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందో ళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మహబూబ్ బాషా, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, వీరేంద్ర, నాగరాజు, వీరప్ప, సుధాకర్, బ్రమ్మయ్య, నరసప్ప, రామాంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడాదుస్తులు ఉచితంగా పంపిణీ

పగిడ్యాల, జనవరి 14, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు క్రీడాదుస్తులను క్రికెట్ క్రీడాకారుడు గుపుల రాజేష్ కుమార్ ఉచితంగా క్రీడాదుస్తులను బుధవారం బీరవోలు బ్రిడ్జివద్ద వెలసిన శ్రీభీమలింగేశ్వరస్వామివారల ఆలయ ప్రాంగణంలో పంపిణీ చేశారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో క్రికెట్ పోటీలను మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో బీరవోలు జూనియర్ క్రికెట్ జట్టుకు గుంపుల రజేష్ కుమార్ 14 మంది క్రీడాకారులకు క్రీడాదుస్తులు ఉచితంగా పంపిణీ చేసిన రాజేష్ కుమార్‌ను పలువురు అభినందించారు. క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు , సిద్దయ్య, హరిచందన, లాశ్రీత, క్రీడాకారులు పాల్గొన్నారు.

తూర్పు ప్రాతకోటకు చేరుకున్న ఎపి హైకోర్టు న్యాయమూర్తి

పగిడ్యాల, జనవరి 14, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటలోని ఆయన స్వగృహానికి బుధదవారం చేరుకున్నారు. శ్రీగంగా పార్వతీ సమేత శ్రీనాగేశ్వరస్వామి తిరుణాల సందర్భంగా స్వగృహానికి వచ్చారు. దీంతో పోలీసులు గౌరవవందనం చేశారు. ఈ నేపథ్యంలో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం,ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డికి పూల మాలలువేసి బొకేను అందజేశారు. ఆదేవిధంగా నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ఎండి జఫ్రుల్లా బోకేను అందజేశారు. నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం పోలీస్ సిబ్బంది శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి జి.వెంకటేశ్వర్లు సిద్దయ్య, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ కుమారి, పద్మనాభం సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

మంత్రాలయం, జనవరి 14, ప్రభాతవార్త; మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని వైసీపీ మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు. రాంపురం శ్రీ రామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా 52-బసాపురం గ్రామంలో భీంరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేవారు. ఈ టోర్నమెంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులు భీంరెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి రిబ్బన్ కత్తిరించి ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్ విజేతలకు 16న బహుమతులు అందజేస్తారు.

ఘనంగా అయ్యప్పస్వామి మకర జ్యోతి

దేవనకొండ, జనవరి 14, ప్రభాతవార్త; మండల కేంద్రమైన దేవనకొండలోని అయ్యప్పస్వామి ఆలయంలో మకరజ్యోతిని అయ్యప్పస్వామి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి నెలలో శబరిమలలో జరిగే అయ్యప్పస్వామి మకరజ్యోతికి ప్రతీకగా ప్రతియేటా దేవనకొండలో నిర్వహిస్తారు. అయ్యప్పస్వామి దేవాలయ ధర్మకర్త వేణుమహారాజ్ ఇంటి నుంచి ఆయన స్వామివారి ఆభరణాలను ఆలయానికి తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. మకరజ్యోతిని చూడడానికి గ్రామస్తులు, మహిళలు భారీగా తరలివచ్చి తిలకించారు. అలాగే అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర మూడు ఆకాశ దీపాలను వదిలారు. అయ్యప్పస్వామి మకరజ్యోతి స్వరూపంగా అయ్యప్పస్వామి దర్శనం ఇస్తారని అయ్యప్పస్వాముల మకరజ్యోతిని నిర్వహించడం ఆనవాయితీ అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యప్పస్వామి కమిటీ చైర్మన్ వేణు మహారాజు, జెడ్పీటీసీ కిట్టు, ఆలయ కమిటీ సభ్యులు వీరేశ్వర్‌రెడ్డి, బసవరాజు, వేణు, శ్రీనివాసులు, గోవిందు, శేఖర్ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండగ

ఆదోనిటౌన్, జనవరి 14, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని నారాయణ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి పండగను పాఠశాల ఏజీఎం రమేష్‌కుమారి అధ్యక్షతన ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్‌కుమార్ సంక్రాంతి పండగ విశిష్టతను గురించి మాట్లాడారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో మొదలయ్యే ఉత్తరాయణ పుణ్యకాలం, పంటలకోత, ప్రకృతి ఆరాధన, కుటుంబ కలయిక, ధాన ధర్మాల వంటి అనేక అంశాల గురించి చాలా చక్కగా ప్రశంసించారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటే రైతుల ఆనందానికి, పశువుల పూజకు, కొత్త ఆశలకు, సంప్రదాయాలకు పునరుజ్జీవనానికి ప్రతీక అని, సంక్రాంతి అంటే సంప్రదాయాలు, సరదాల సంగమం, ముగ్గులు, గంగిరెద్దుల మేళాలు, హరిదాసులు, దూడూ బసవన్నల సందడితో పల్లెటూర్లు ఉత్సాహభరితంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పిల్లల తలమీద భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. భోగి మంటల మీద కొత్త ఆహార ధాన్యాలతో చక్కెర పొంగలి తయారు చేసి అందరికీ నైవేద్యంగా సమర్పించారు. కొందరు విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా హరిదాసుల వేషధారణ వేసి అందరినీ అలరించారు. ముగ్గుల పోటీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి జయప్రదం చేశారు.

ఏపీ సీనియర్ మహిళా వన్‌డే జట్టుకు కెప్టెన్‌గా అంజలీ శర్వాణి ఎంపిక పట్ల హర్షం

ఆదోనిలీగల్, జనవరి 14, ప్రభాతవార్త; ఏపీ సీనియర్ మహిళా వన్‌డే జట్టుకు ఆదోని బిడ్డ అంజలి శర్వాణి కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల ఆదోని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విట్టా రమేష్, నాయకులు, హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2025-26 సీజన్‌కుగానూ ఆంధ్రా క్రికెట్ సీనియర్ మహిళా వన్ డే జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో 2022లో భారత మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికై ఆస్ట్రేలియాలో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్న అంజలి శర్వాణి ప్రస్తుతం ఫిబ్రవరి నెలలో ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సీనియర్ వన్‌డే పోటీలకు జట్టు నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నారన్నారు. అంజలి శర్వాణి సాధించిన ఈ ఘనతకు ఆదోని ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ దేవేంద్రగౌడ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్‌తో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధికారులకు ఆదోని క్రికెట్ అసోసియేషన్ తరపున విట్టా రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ముజీబ్, సెక్రటరీ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ కంబిరెడ్డి, జేఎం బాషా, ట్రెజరర్ వెంకటేష్‌బాబు, కోచ్ బాలాజీరావు పాల్గొని శర్వాణికి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త జీవోలను భోగిమంటల్లో ధగ్ధం చేసిన వామపక్షాలు

నందికొట్కూరు, జనవరి 14, ప్రభాతవార్త : ఉపాధి హామీ కార్మికులకు హానీ కలిగించే వీబీజి రాంజీ కొత్తచట్టం, నాలుగుకోడ్ల జీవో, ప్రజా వ్యతిరేక నిర్ణయాల జీవోలను వామపక్ష పార్టీలు వేరు వేరుగా ఆ జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. బుధవారం పట్టణంలో మరియు వివిధ గ్రామాలలో జీవోలను మంటల్లో వేసి కాల్చారు. వారు మాట్లాడుతు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజు నుండి ఉద్యోగ, కార్మిక, వివిధ రంగాలను అణిచి వేసేందుకు కు ట్రలు చేస్తు పెట్టుబడిదారులకు అండగా నిలిచేందుకు కుట్రలు చేస్తున్నదని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. సిపియం, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ, ఏ.ఐ.కె.యం. ఐ.ఎఫ్.టి.యు. వివిధ ప్రజా సంఘాల నాయకులు విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా శ్రీగోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం

నందికొట్కూరు, జనవరి 14, ప్రభాతవార్త; ధనుర్మాస వ్రత మహోత్సవం 30రోజుల అనంతరం బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీగోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గత నెల 16 నుండి ఈ నెల 14 వరకు ధనుర్మాస వ్రత మహోత్సవాన్ని స్థానిక శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అలువాల కుటుంబ సభ్యుల అధ్వర్యంలో విశేష నిత్యకైం కర్యములు నిర్వహించారు. 25న ఉదయం తిరుప్పాడ సేవ,30న వైకుంఠ ఏకాదశి సంధర్భంగా ఉత్తర ద్వార దర్శనం, 1న పూలంగి సేవ, 3న కుత్తువిళక్కు పాశురం సంధర్భంగా దీపాలంకరణసేవ, 8న పోతిపాశుర సంధర్భంగా భక్తులచే విశేష హారతులు, 9న సాయంత్రం చిన్నకృష్ణుని రేపల్లె వేడుకలు, 11న కూదారైసేవ 108 గిన్నెలతో పాయస నివేదన, 13న ఉత్సవ మూర్తులకు తిరుమంజన సేవను దేవాలయ అర్చకులు వై.ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. 14న శ్రీగోదా రంగనాథుల కళ్యాణ అర్చకులు ఓరుగంటి మనోహర్‌శర్మ, జొన్నాభట్ల శశిదర్‌శర్మ మంత్రోచ్చరణలతో భాజభజంత్రీలతో అశేష భక్తజనుల మధ్య భోగి పండుగ రోజు స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుపండుగలా జరిగింది. గౌరవ అధ్యక్షులు అలువాల రాంమూర్తి, సత్సంగ్ నిర్వాహకులు నరహరి హరికృష్ణ, కార్యదర్శిలు అలువాల బాలయ్య, అలువాల కిషోర్,ఈపూరి ఓంకారమయ్య, భక్తులు పాల్గొన్నారు.

రంగవల్లులు, భోగి మంటలతో సంభరాలు

నందికొట్కూరు, జనవరి 14, ప్రభాతవార్త; మూడు రోజుల సంక్రాంతి పండుగలో భాగంగా బుధవారం ఉదయం తెల్లవారుజామున పట్టణంలో భోగి మంటలతో యువతి యువకుల సంభరాలు అంబరాన్ని అంటాయి, అలాగే ఇళ్ళ ముందర అంగరంగ వైభవంగా మహిళలు రంగు ముగ్గులను వేస్తు (రంగవల్లులు) గొబ్బెమ్మలను ఏర్పాటు చేస్తూ సంధడి చేశారు. వీధి వీధిన పాత సామానులతో వేసిన భోగి మంటలు వేశారు. హరిదాసు సంకీర్తనతో , గంగిరెద్దుల సవ్వడితో కోలాహాలం చేశారు.

ఆదోని జిల్లా కోసం 34 రోజులకు చేరుకున్న దీక్షలు

ఆలూరు, జనవరి 14, ప్రభాతవార్త; అత్యంత వెనుబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతు ఏజేసీ ఆధ్వర్యంలో ఆలూరు లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 34 రోజులకు చేరుకున్నాయి. బుధవారం జరిగిన దీక్షలో హాలహార్వి మండలం నిట్రవటి, గూళ్యం,విరుపాపురం గ్రామస్తులు కల్లి లక్ష్మన్న,మాయప్ప, గాదిలింగ, ఎం.గాదిలింగ, బసప్ప, శేషప్పశెట్టి, నాగభూషణం శెట్టి, ఎల్లప్ప, నాగరాజు, నరేష్‌గుప్తా, ఆదినారాయణప్ప, అడివప్ప, కూర్చోన్నారు. బి.సి.వై.పార్టీ జిల్లో అధ్యక్షులు అర్జున్, జేపీసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్‌రెడ్డి, పూల రామాంజనేయులు ఆదోని జిల్లా సాధించేంత వరకు పోరాటం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పంధించి నిర్ణయం తీసుకోవాలని, ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారని వారు తెలిపారు. రైతు సంఘం నాయకులు చాపల గోపాల్, మార్పు సంస్థ ప్రతినిధి వేమనరెడ్డి, వైసిపి నాయకులు రాజశేఖర్ సంఘీభావం తెలిపారు.

భోగిమంటల్లో ఉపాధి హామీ కొత్త బిల్లు వి.బి.జి.రాంజీ బిల్లు

ఆలూరు, జనవరి 14, ప్రభాతవార్త : ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి నూతన విధి విధానాలతో వి.బి.జి.రాంజీ గా బిల్లును ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ నాయకులు భోగి మంటల్లో బిల్లులను(జీవోలను) వేసి నిరసన తెలిపారు.బుధవారం ఆలూరు,ఆగ్రహారం గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి హానుమంతు మాట్లాడుతు ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పుతో పాటు ఉపాధి హామీని నిర్వీర్యం చేసే విధంగా చేయడం కేంద్రానికి తగదని, ఇప్పటికే విభజన ఏపి లో నిధులు లేక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కొత్త బిల్లులు రాష్ర వాటా 40శాతం ఉండడం వల్ల రాబోయే కాలంలో ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసేందుకు బిజేపి కుట్ర చేస్తోందన్నారు. పాత చట్టంతోనే ఉపాధి హామీ పథకం కొనసాగించాలని లేని పక్షంలో కూలీలను సమీకరించి బిజేపికి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని యన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విటల్, ఈరన్న, శేఖర్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

పత్తికొండ,జనవరి 14,ప్రభాతవార్త; సంక్రాంతి పండుగ పురస్కారించుకొని పట్టణంలోని చదువుల రామయ్య భవనం ఆవవరణంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏపి మహిళా ససమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు భ్రమరాంబ, ససరస్వతి, లలిత, ఎస్.టి.యు.మండల కార్యదర్శి మారుతి వ్యవహరించారు. ముగ్గుల పోటీలో ప్రతిభ చాటిన విజేతలకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండవ బహుమతి రూ.3 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు, ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌర అధ్యక్షులు పి.రామచంద్రయ్య చేతుల మీదుగా విజేతలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

ఆస్పరి,జనవరి 14,ప్రభాతవార్త; క్రీడలు ఆడడం వలన మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సర్పంచ్ మూలింటి రాధమ్మ, సి.ఐ.గంగాధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆస్పరి యూత్ సేవా సమితి అధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్ చేసి వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు యువత విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలని, మంచి ప్రతిభ కనపరిచి పేరు సంపాధించుకోవాలన్నారు. క్రీడల్లో రాణిస్తే యువతి యువకులకు మంచి ఉజ్వల భవిషత్తు ఉంటుందన్నారు. క్రీడలలో పాల్గొనప్పుడు మంచి స్నేహాపూరిత వాతావరణంలో ఆడాలని గెలుపు ఓటమిలను సమానంగా చూడాలని వారు సూచించారు. కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.30,016, రెండవ బహుమతిగా రూ.20,016, మూడ బహుమతిగా రూ.10,016 లను ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడిసిసి మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, మేకల రంగనాథ్, రాళ్ళదొడ్డి గఫూర్, సప్లయర్స్ రామాంజనేయులు, ఆర్గనైజర్లు తలారి రామకృష్ణ, అరవింద్, హానుమంతు, మహేష్, నరసింహులు, రాజు, బాలముని,హరి, సంజన్న తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ జి రాంజీ జీవోను భోగి మంటల్లో ధగ్ధం

తుగ్గలి,జనవరి 14,ప్రభాతవార్త: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పు చేసి బిజేపి ప్రభుత్వం గాంధీజీని మరోసారి అవమానపరిచిందని నిరసిస్తూ సిపిఐ పార్టీ నాయకులు జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబీరసూల్ మాట్లాడుతు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దుద చేసి తలలేని మొండెంలాగా తయారు చేస్తూ పేరు మార్చడం అత్యంత ధుర్మార్గమన్నారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వ 10శాతం ఉన్న చట్టాన్ని 60శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రంపై భారం మోపడం చాలా అన్యాయం అన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పంధించి పాత పద్దతిలోనే ఉపాధి హామీ పథకం కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశరు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవచేసే వారు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

కర్నూలు మున్సిపల్, జనవరి 14, ప్రభాతవార్తః మానవసేవయే మాదవసేవ అన్న సూక్తిని భగవాన్ శ్రీ బాలసాయి బాబా అచరించి పేదలకు ఎనలేని సేవలు అందించారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కొనియాడారు. బుధవారం నగరంలోని శ్రీనిలయంలో నిర్వహించిన బాలసాయిబాబా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌లు బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పేద ప్రజలకు ఉచితంగా కుట్టుమిషన్లు, కూరగాయాల తోపుడుబండ్లు, గ్రైండర్లు, వికలాంగులకు ట్రైసైకిళ్ళను పంపణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవచేసే వారు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. బాలసాయిబాబా తన ట్రస్ట్ ద్వారా విద్యాసంస్థలు ఏర్పాటుచేసి ఉచిత విద్యను అందించడంతో పాటు పేద ప్రజల ఉపాధికి సహాయ సహకారాలు అందించారన్నారు. ఆయన మరణాంతరం కూడ ట్రస్ట్ సభ్యులు బాబా ఆశయాలు సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామరావు బాబా భక్తులు పాల్గొన్నారు.

పోలీస్‌పై తెలుగు తమ్ముడు వీరంగం

- ఆయన ఒక మండల ఇసుక డాన్ - టీడీపీ మండల క్లస్టర్-2 ఇంచార్జీ వీరేష్

- అధికారులు ఆయనను ప్రశ్నిస్తే బదిలీలు తప్పవంట

నందవరం, జనవరి 14, ప్రభాతవార్తః ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులపై తెలుగు తమ్ముడు వీరంగం సృష్టించారు. బుధవారం నాగలదిన్నె చెక్‌పోస్టు వద్ద నదికైరవాడి గ్రామానికి చెందిన ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు క్లస్టర్-2 ఇంచార్జీ వీరేష్ మద్యం తప్పతాగి తెలంగాణ నుండి సరిహద్దులు వస్తుండగా ద్విచక్రహవానం కిందపడ్డారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ లేపి జాగ్రత్తగా వెళ్లమని సూచనలు చేశారు. నీవు ఏవరు నన్ను జాగ్రత్తగా వెళ్లమని సూచనలు ఇవ్వడానికి అని నానా బూతులు తిడుతూ, నీవు పోలీస్ అయితే నాకేంటి అని వీర్రవీగిపోయారు. ఈయన గతం నుండి ఆ మండలంలో ఒక ఇసుక డాన్. స్థానిక ఎమ్మెల్యే చనువుతో విధులు నిర్వహిస్తున్న అధికారులపై రెచ్చిపోతున్నాడు. గతంలో ఆయన ఇసుక ట్రాక్టర్‌లను నిలిపిన ఎస్ఐపై దుర్భాషలాడుతూ మూడు గంటల్లో నిన్ను విధుల నుండి బదిలీ చేయిస్తానని శపథం చేశారు. అప్పటి నుండి ఆయన ఇసుక ట్రాక్టర్‌లను ఎవరైనా నిలపాలన్న భయం గుప్పిట్లో అధికారులు విధులు చేపడుతున్నారు. ఇదంతా స్థానిక ఎమ్మెల్యే అండ చూసుకొని అని ప్రజలు అధికారుల్లో వినికిడి. పోలీసు అధికారులు ఇప్పటికైనా ఆయనపై కేసులు నమోదుచేస్తారా లేదా అధికార పార్టీ నాయకుడని వదిలేస్తారా అని ప్రజలు ఎదురుచుస్తున్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా వంకదారి శ్రీనివాసులు

రుద్రవరం, జనవరి 14, ప్రభాతవార్తః మండల కేంద్రంలోని శ్రీవాసవి ఆర్యవైశ్యసంఘం నూతన అధ్యక్షులుగా వంకదారి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం నూతన అధ్యక్షులుగా వంకదారి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించగా ఉపాధ్యక్షులుగా నల్లగట్ల వెంకటేశ్వర్లు కోశాధికారి, నల్లగట్ల వెంకట సత్యనారాయణ కార్యదర్శిగా, పాలూరు వెంకటసుబ్రమణ్యం రావులను ఎంపిక చేశారు. గౌరవ సలహాదారులుగా ఎల్వీ రంగనాయకులు, గంగిశెట్టి తిమ్మయ్య, సోలవేటి వెంకటశెట్టి వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా బైసాని నాగేశ్వర్‌రావు, నల్లగట్ల సుబ్బ నరసయ్య, బింగుమళ్ల సురేష్, జూటూరు మోహనకృష్ణ, బోనగిరి కృష్ణమూర్తి, ఈపూరి రమణ, సి రామాంజనేయులు, రాచమడుగు సతీష్, బింగుమళ్ళ నాగేంద్రలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీవాసవీమాత ఆశీస్సులతో సంఘ సభ్యుల సహకారంతో ఎటువంటి పక్షపాతం లేకుండా దేవాలయ అభివృద్ధికి, సంఘం బలోపేతానికి తన శాయశక్తుల కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో యువజన ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

- ఎస్ఐ

మహానంది, జనవరి 14,ప్రభాతవార్తః మండలంలో ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏవరైనా పేకాట, కోడిపందేలు అడడం నేరమన్నారు. నందిపల్లి, గాజులపల్లి గ్రామాల పరిధిలోని అనుమాన

శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులు అటవీశాఖ అధికారుల సలహాలు పాటించాలి

ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్ర వెళ్లే యాత్రికులకు అటవీ శాఖ అధికారులు సలహాలు ఇచ్చారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు వన్య ప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో బుధవారం మండల పరిధిలోని బైరులూటీ సమీపంలో పాదయాత్రగా వెళ్లే భక్తులతో ముఖాముఖిగా మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని వెంకటాపురం గ్రామం నుండి వచ్చేనెల ఫిబ్రవరి 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు అడవి మార్గంలో పాదయాత్రగా

శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులు అటవీ శాఖ అధికారుల నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. అడవిలో ప్లాస్టిక్ బాటిల్ లో వేయవద్దని సిగరెట్లు బీడీలు కాల్చవద్దని పేర్కొన్నారు. మద్యం సేవించడం నిషేధమని తెలిపారు. యాత్రికులకు అడవి మార్గం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీరి వెంట ఎఫ్ ఆర్ ఓ కృష్ణ ప్రసాద్ అటవీశాఖ సిబ్బంది శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు

సామూహిక.. భోగి పండ్లు

శ్రీశైలం ప్రాజెక్ట్ జనవరి 14,ప్రభాతవార్త

భోగి పండుగను పురస్కరించుకుని దేవస్థానం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించింది. చిన్న పిల్లలకు ఈ భోగింపండ్లు వేయబడ్డాయి. స్థానికులతో పాటు పలు ప్రదేశాల నుంచి వచ్చిన యాత్రికుల చిన్నారులకు కూడా భోగిపండ్లను పోయడం జరిగింది. ఈ భోగిపండ్ల కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి. రమణ, చిటిబొట్ల భరద్వాజశర్మ,దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు కె. శివప్రసాద్ స్వామి, స్థానాచార్యులు (అధ్యాపక), యం. పూర్ణానందరం, సహాయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటేశ్వరరావు, పలువురు అర్చకస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గొబ్బెమ్మలు, గొబ్బిపాటలు, హరిదాసులు, చలిమంటలు మొదలైన వేడుకలతో సంక్రాంతి

పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడిఉందన్నారు. భోగినాడు ఆచరించే సంప్రదాయంలో చిన్నారులకు భోగిపండ్లను పోయడం అనేది ఒక ప్రధాన సంప్రదాయంగా వస్తోందన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఆలయప్రాంగణంలో జరుపుకుంటున్న ఈ చిన్నారులందరూ ఎంతో అదృష్టవంతులని తెలిపారు. చిన్నారులందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లవేళలా లభిస్తుండాలన్నారు. అదేవిధంగా చిన్నారులకు రేగుపండ్లు పోయడంలో పలు వైజ్ఞానిక అంశాలు కూడా యిమిడి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమములో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని పఠించారు. తరువాత సంప్రదాయాన్ని అనుసరించి గణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించబడ్డాయి. పూజాదికాల తరువాత రేగుపండ్లను, పూలరేకులతో కలిపి పిల్లలపై వేయడం జరిగింది. ఇంకా ఈ భోగింపండ్ల గురించి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయి. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. పిల్లలపై భోగిపండ్లను వేయడం వలన బ్రహ్మరంధ్రం ప్రేరేపించబడుతుందని, దాంతో మెదడు ఉత్తేజాన్ని పొంది పిల్లలలో జ్ఞానశక్తి పెరుగుతుందని కూడా చెబుతారు.

మెడికవర్ హాస్పిటల్స్‌లో ఘనంగా భోగి వేడుకలు

: బోన్ ఫైర్, చిన్నారులతో రెగిపళ్ళు సంబరాలు

కర్నూలు హాస్పటల్ జనవరి 14 ప్రభాతవార్త :

సంక్రాంతిక్పర్వదినాన్ని పురస్కరించుకుని మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో భోగి వేడుకలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో భోగి బోన్ ఫైర్ నిర్వహించడంతో పాటు రెగిపళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. నీయోనాటాలజిస్ట్ పీడియాట్రిషియన్ డా. సింధూర రెడ్డి గారు, పీడియాట్రిషియన్ డా. అనుష గారు ఓపీడీకి వచ్చిన చిన్నారులకు రెగిపళ్ళు పంచి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం పిల్లల ఆరోగ్యం, ఆయురారోగ్యాలు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు హెడ్ శ్రీ డా. వై. మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పండుగలు సిబ్బందిలో ఐక్యతను, ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పని ఒత్తిడిని తగ్గిస్తూ సానుకూల వాతావరణాన్ని సృష్టించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ భోగి వేడుకల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది మరియు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

మంత్రాలయం, జనవరి 14, ప్రభాతవార్త;

మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ భార్గవి బుధవారం విచారణ చేపట్టారు. డిసెంబర్ 31న రాత్రి గ్రామానికి చెందిన చాకలి నరేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన చక్రవర్తి, విజయ్‌లను కులం పేరుతో దూషించి కత్తితో దాడి చేయడంతో నరేష్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయ్యింది. ఇందులో భాగంగా డీఎస్పీ బూదూరు గ్రామంలో సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను విచారణ చేశారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని డీఎస్పీ తెలిపారు. వీరి వెంట మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు, ఎస్ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో వైభవంగా అభిషేకం, గోదా కళ్యాణం

ఆళ్లగడ్డ, జనవరి 14, ప్రభాతవార్తః

శ్రీఅహోబిలం మఠం పరాధిన శ్రీలక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం అహోబిలంలో భోగి కళ్యాణం సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకం, సాయంత్రం గోదా కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈఉత్సవంలో ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విఎల్ఎన్ రామానుజన్ మణియార్, సౌమ్యనారాయన్ అర్చకులు ఉభయదారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు

కొత్తపల్లె, జనవరి 14, ప్రభాతవార్తః

సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా బుధవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ముందు ముగ్గులు వేసి దేవతామూర్తులను ప్రత్యేక అలంకరణలు అలంకరించి ప్రత్యేక అలంకరణలో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లి దేవతమూర్తులను దర్శించుకున్నారు.

ఘనంగా మకరజ్యోతి మహోత్సవం

చాగలమర్రి, జనవరి 14, ప్రభాతవార్తః

చాగలమర్రి పట్టణంలోని ఏకశిల పదునెట్టాంబడి అయ్యప్ప ఆలయంలో బుధవారం రాత్రి మకర జ్యోతి దర్శనం భక్తులకు కల్పించారు. ప్రతియేటా శబరిమలలో మకరజ్యోతి మాదిరిగానే ఇక్కడి ఆలయంలో అనవాయితీగా మకరజ్యోతిని ఎం రాధాకృష్ణమూర్తి మనువడు హానిష్ జ్యోతిని వెలగించారు. ఆలయ అర్చకులు పవన్‌కుమార్ ఆద్వర్యంలో అయ్యప్పస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

హంద్రీనది నుంచి అక్రమంగా.. ఇసుక తరలిస్తే చర్యలు

– రాయలసీమ జోన్ మైనింగ్ అధికారుల విచారణ

గోనెగండ్ల,జనవరి,14,ప్రభాతవార్త :

గంజహల్లి హంద్రీ నది ను ంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాయలసీమ జోన్ డీప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ ఏ.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ కే.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మధ్యాహ్నం గంజహల్లి హంద్రీనదిలో ఇసుకను తవ్వి అమ్మకాలు జరపే ప్రాంతంకు వెళ్లి విచారణ చేశారు. ఇసుక ఉన్న హం ద్రీ భూమి గాజులదిన్నె ప్రాజెక్టుకు చెందిన భూమిగా రెవెన్యూ రికార్డులో ఉంది. అయితే గంజహల్లికి చెందిన ఓ వ్యక్తి తన సొంత భూమి అని ట్రాక్టర్ ట్రిపుకు రూ.400లకు ప్రవేట్ వ్యక్తులకు అమ్మకాలు జరుపుతున్నారు. ఈవిషయం అధికారుల విచారణలో తెలిసింది. హంద్రీ నదిలో ఎక్కడెక్కడ ఇసుకను తవ్వకాలు జరిపారు. రోజుకు ఎన్ని ట్రాక్టర్‌ల ఇసుకను తరస్తున్నారు. ఏఏ గ్రామాలకు తరలిస్తున్నారు అని మైనింగ్ అధికారులు విచారణలో తెలుసుకున్నారు. అలాగే హంద్రీని ఎంత లోతుకు తవ్వి ఇసుకను తరలించారు. అని కొలతలు వేశారు. హంద్రీలో ఇసుక ఉన్న భూమి తనదే నని చెప్పుకుంటున్న శ్రీనివాసులను మైనింగ్ అధికారులు విచారించారు. అలాగే స్థానిక పోలీసులు శ్రీనివాసులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హంద్రీ నదిలో ఎంత లోతుకు తవ్వాకాలు జరిపారు. ఎంత వెడెల్పులో తవ్వారు అని

కొలతలు వేశారు. అలాగే హంద్రీలో గాజులదిన్నె ప్రాజెక్టుకు చెందిన భూమిని తన స్వంతభూమి అని అక్రమంగా ఇసుకను అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకున్న శ్రీనివాసులపై కూడా విచారణ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదికను అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు తెలిపారు. గోనెగండ్ల మండలంలో ఇసుక రీచ్‌కు ప్రభుత్వ అనుమతులు ఇవ్వలేదని వారన్నారు. ఇక నుంచి ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

మైనింగ్ అధికారుల విచారణతో అక్రమ ఇసుక వ్యాపారులకు దడ ః

రాజకీయ బలంతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండటంపై మైనింగ్ అధికారులు బుధవారం హంద్రీ నదిని సందర్శించి విచారణ చేపట్టడంతో అక్రమ ఇసుక వ్యాపారుల గుండెళ్లో దడ మొదలైంది. ఎవరిపై నైనా కేసులు నమోదు చేశారా లేదా అని తెలుసుకునే ందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. బుధవారం ఎవ్వరు హంద్రీ నదివైపు ఒక్క ట్రాక్టర్ కూడా వెళ్లలేదు. హం ద్రీనదిలో ఇసుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటిపోయి వచ్చే వేసవిలో గ్రామానికి తాగునీటి సమస్య వసు ్తందని గ్రామస్థులు తెలుపుతున్నారు. ఇక పోలీసులు, రెవెన్యూ అధికారులు గట్టి చర్యలు తీసుకుంటే ఇక ఇసుక వ్యాపారుల వసి ముగిసినట్టేనని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం.. సద్వినియోగం చేసుకోండి

: ఉచితంగా అందించే గ్యాస్ స్టవ్ కనెక్షన్లు అర్హులైన వినియోగదారులకు పంపిణీ

: గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గంగాధర్ రెడ్డి

ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద పేద ప్రజలకు రేషన్ బియ్యం కార్డు కలిగి ఉండి ఇంతవరకు గ్యాస్ కలెక్షన్ లేనివారు తోపాటు 300 యూనిట్లు విద్యుత్ బిల్లు చెల్లించలేని వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్ కలెక్షన్ అందించడం జరుగుతుందని ఆత్మకూరు గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గంగాధర్ రెడ్డి తెలిపారు బుధవారం పట్టణంలోని గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించడం జరుగుతుందని వివరించారు ఈ అవకాశాన్ని ఆత్మకూరు ప్రాంతంలోని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు అర్హులైన వినియోగదారుల యొక్క వివరాలు ఇంతవరకు ఎలాంటి గ్యాస్ కలెక్షన్ లేకుండా ఆ ఇంటిలో ప్రభుత్వ ఉద్యోగం లేని నిరుపేదలు సంబంధించిన రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు తోపాటు ఇతర పత్రాలను గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో తమ వివరాలను జిరాక్స్ కాపీలతో అందించగలరని తెలియజేశారు ఉచితంగా ఉజ్వల గ్యాస్ స్టవ్ తో పాటు కనెక్షన్ పొందవచ్చు అని అన్నారు ఎవరికైనా పెద్ద గ్యాస్ స్టవ్ కావాల్సినవారు తగు మొత్తం చెల్లించి పెద్ద గ్యాస్ స్టవ్ ను పొందవచ్చని వివరించారు ఇంతవరకు సింగిల్ గ్యాస్ సిలిండర్ ఉన్న వినియోగదారులు రెండవ గ్యాస్ సిలిండర్ పొందవచ్చని సూచించారు గ్యాస్ పైపును రెగ్యులేటర్ గాని కిచెన్ స్టోర్ వద్ద గాని మోటార్ సైకిల్ పై ఇళ్ల దగ్గరికి వచ్చే వ్యక్తుల చేత ఎలాంటి రిపేరీలు చేయించుకోవద్దని వినియోగదారులకు విన్నపించారు గ్యాస్ ప్రమాదాలపై ప్రజల అప్రమత్తంగా ఉండి గ్యాస్ సిలిండర్ పైపులైను రెగ్యులేటర్ ఎప్పటికప్పుడు వంట ముగిసిన తర్వాత పరిశీలన చేసుకోవాలని అన్నారు ఒకవేళ ఏదైనా గ్యాస్ లీకేజీ వచ్చినచో వెంటనే గ్యాస్ పైపును హెచ్ పి కంపెనీతో ఉన్న పైపును కొత్తది వేసుకోవాలని చెప్పారు గ్యాస్ డెలివరీ బాయ్స్ నుంచి సిలిండర్ ఇంటికి వచ్చిన మరుక్షణమే గ్యాస్ లీకేజీ ఏమైనా ఉన్నదా అనే విషయాన్ని వినియోగదారులు పరిశీలన చేసుకోవాలని తెలిపారు ముఖ్యంగా వంటలు చేసే చిరు వ్యాపారులు గ్యాస్ ఏజెన్సీ వారి దగ్గర 5 కేజీలు, 2 కేజీల అందుబాటులో ఉన్న వాటిని వినియోగదారులు లారీ డ్రైవర్లు పానీ పూరి, బజ్జీల బండ్లు, చికెన్ పకోడా వ్యాపారులకు అందుబాటులో ఎప్పుడైనా ఎక్కడైనా అందించే విధంగా గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ వారు ప్రత్యేక చొరవ తీసుకోవడం

జరిగిందని చెప్పారు ఈ అవకాశాన్ని ఆత్మకూరు ప్రాంతంలో చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు హెచ్ పి గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు తప్పనిసరిగా హెచ్ పి. కంపెనీకి సంబంధించిన పైపు గ్యాస్ రెగ్యులేటర్ వాడిన వారికి ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తగిన రీతిలో భీమా సౌకర్యనికి అర్హులు అవుతారని చెప్పారు హెచ్.పీ గ్యాస్ ఆధ్వర్యంలో వినియోగదారులకు పలు అనుమానాలు సలహాల కోసం ఎల్లవేళలా గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు తమ సేవలు అందించే విధంగా ముందుంటామని మీడియా ముఖంగా తెలియజేశారు

కాపురంలో చిచ్చుపెట్టిన ప్రభుత్వ ఉద్యోగం

– కంబదహాల్ వాసి యువతిని ప్రేమించి

పెళ్లిచేసుకొని వదిలేసిన ప్రభుత్వ టీచర్

నంద్యాల, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధిః

కర్నూలు జిల్లా సి బెలగల్ మండలం కంబదహాల్ గ్రామానికి చెందిన సారమ్మ అనే యువతి కరూ ్నలులో ఓ స్కూల్ ప్రైవేట్‌జాబు చేస్తుండగా నంద్యాల జిల్లా సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన మహేష్ జాబ్ కోసం కోచింగ్ తీసుకుంటున్నాడు. వీరిద్దరి రూంలు కర్నూలులోపక్క పక్కనే ఉండంతో కాస్త ఇద్దరికి పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారి ఒకరినొకరు మనసులు కలుసుకునే వరకు దారితీసింది. వీరిద్దరి ప్రేమ రెండు సంవత ్సరాల వరకు కొనసాగింది. పెళ్లి చేసుకొని ఏడు అడుగులు వేసి జీవితాంతం నీకు తోడుగా ఉంటానని నమ్మించాడు. మహేష్‌కు ప్రభుత్వ టీచర్ ఉద్యోగం రాగానే ఆ యువతీని దూరం పెడుతూ వచ్చాడు. ఇద్దరి కలయిక సరిగా ఉండకపోవడం, ఫోన్లుచేసినా ఎత్తకపోవడం, స్విచ్చాఫ్ వంటివి

చేయడం జరగడంతోవారిద్దరి మధ్య దూరం గ్యాప్ ఏర్పడి తరచు గోడవలు పడుతూ వచ్చేవారు. వీరు పరస్పరం కర్నూలు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టుకునే వరకు రావడం బయపడిన మహేష్ కేసు నమోదు అయితే జాబ్ పోతుందని భయపడి మళ్లీ కొద్దిరోజులు ఇద్దరు కలిసి ఉండడం జరిగింది. ఆ తరువాత అమ్మాయికి తెలియకుండా మహేష్ తన స ్వగ్రామం అయిన నంద్యాల జిల్లా సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి గుట్టుచప్పుడు కాకుండా చేరుకున్న టీచర్ మహేష్. ప్రభుత్వం ఉద్యోగం రాగానే అమ్మాయి సారమ్మను వదిలించుకొని గుట్టుచప్పుడు కాకుండా రాత్రి రా త్రి ఆకుమల్లకు చేరుకున్న ప్రబుద్ధుడు టీచర్ మహేష్. వివరాలు తెలుసుకొని భర్త గ్రామం ఆకుమల్ల గ్రామానికి చేరుకొని నిలదీసి అడగడంతో భర్త మహేష్‌తో సహా కుటుంబ సభ్యులు నాపై దుర్భాషలాడి నీకు డబ్బులిస్తా మా ఊరి నుండి వెళ్లిపో అంటూ దాడికి దిగడం జరిగింది. అవేదన వ్యక్తం చేసిన బాధితురాలు బాగోతంపై సంజామల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. కోవెలకుంట్ల సిఐ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ హనుమంతునాయక్ ఇరువురికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. మహేష్ బుద్ధి మారుతుందని నెల గ్రామంలోనే ఓపికపట్టాం అయినా మారలేదు. తరచూ నాపై బూతు పురాణాలతో తిడుతూ ఇష్టానుసారంగా కుటుంబ సభ్యులు, భర్త మహేష్ దాడికి దిగి ఇష్టానుసారంగా కొట్టి గాయపరిచినట్లు ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు సార మ్మ. నాపై దాడికి పాల్పడిన మహేష్‌పై కోవెలకుంట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ప్రభుత్వం టీచర్ మహేష్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. నాకు అన్యాయం చేసిన ఈశాడిస్టు ప్రభుత్వ టీచర్ మహేష్‌పై చర్యలు తీసుకొని కేసు నమోదుచేసి నాకు న్యాయం చేయాలని

టిడిపి ఆధ్వర్యంలో.. ముగ్గుల పోటీలు

పత్తికొండ రూరల్ జనవరి 14 ప్రభాతవార్త :

మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు బతిన రాజశేఖర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమానాలు అందజేశారు. బుధవారం నాడు సంక్రాంతి పండుగ అందులో భాగంగా నలకదొడ్డి గ్రామంలో గ్రామ ప్రజలు స్త్రీలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ ముగ్గుల పోటీలందు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా పొందిన వారికి బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యంలో బహుమానాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడి టిడిపి నాయకులు రఘు శేఖర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

ఆదోని పట్టణ అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసిపి కౌన్సిలర్లు

: మాజీ కౌన్సిలర్ మారుతీ, కల్లూబాయి మల్లికార్జున

ఆదోని జనవరి 14 ప్రభాతవార్త :

ఆదోని అభివృద్ధిని వైసిపి కౌన్సిలర్లు అడ్డుకుంటున్నారని మాజీ కౌన్సిలర్ మారుతి. కల్లూబావి టిడిపి నాయకుడు మల్లికార్జున అన్నారు కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే పార్థసారథి టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు అన్ని రకాలుగా ఆదోని అభివృద్ధికి కష్టపడుతుంటే ఆదోనిలో మంగళవారం జరిగినటువంటి మునిసిపల్ బడ్జెట్ సాధారణ సమావేశానికి వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు హాజరు కాకుండా కేవలం వాళ్ళ స్వలాభాలు కూటమికి మంచి పేరు రాకుండా ఆదోనిని అభివృద్ధి కాకుండా అడ్డుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించడం జరిగినది గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆదోని అన్ని విధాల అభివృద్ధికి కట్టుబడి ఉందని వైసిపి కౌన్సిలర్లు ప్రగల్భాలు పలికి ఇప్పుడు ఇలా నడుచుకోవడం ఆదోని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో సరైన గుణపాఠం మీకు చెబుతారని రాష్ట్రంలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో మీకు 151 నుండి 11 సీట్లకు కుదించడం జరిగిందని హెచ్చరిస్తూ మీకు కూడా ఆదోని ప్రజలు దాదాపు 90 సీట్లు మీకు కట్టబెడితే ఆదోని ప్రజల అభివృద్ధినీ అడ్డుకుంటూ ఉంటే భవిష్యత్తులో మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని హెచ్చరించడం జరిగినది

పడమర ప్రాతకోటలో అకట్టుకున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు

– మహిళలతో కిక్కిరిసిపోయిన అలయప్రాంగణం

పగిడ్యాల, జనవరి 14,ప్రభాతవార్త :

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామంలో శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీ నందీశ్వరసా ్వమి వారల తిరుణాలను పురష్కరించుకుని బుధవారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు అందరిని అకట్టుకున్నాయి. అత్యధిసంఖ్యంలో మహిళలు పాల్గొన్నాడంతో అలయఅవరణం కిక్కిరిసిపోయింది. సం క్రాంతి సందర్భాంన్నిబట్టివేసిన ముగ్గులను మహిళలు పోటీపడి వేశారు. ముగ్గుల పోటీలను నందికొట్కూరు రూరల్ ఎస్ఐ టి.సబ్రమణ్యం,, ముచ్చుమర్రి ఎస్ నరేంద్ర పరిశీలించారు. అయితే ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో సుప్రియ, ద్వితీయస్థానంలో పూజిత, తృతీయ స్థానంలో రేణుకాలక్ష్మి నిలిచారు. వీరికి నగదు బహుమతులు, 25మందికి ప్రోత్సాహకబహుమతులను నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం చేతులమీదుగా నిర్వాహకులు యర్రం దశరథరామిరెడ్డి, అల్లీహుశేన్, దండువారి రామనాయుడుల అందజేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ రివర్స్‌గేర్ పందెంపోటీలలో పోటీలను ప్రారంభించిన సిఐ సుబ్రమణ్యం : శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీనందీశ్వరస్వామివారల తిరుణాల సదర్భంగా బుధవారం నిర్వహించిన 10 నిముషాల ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలలో 52 మీటర్లు రివర్స్ నడిపిన రేపల్లె రమేష్‌కు 1వ బహుమతి రూ. 5,000లు, 23.8మీటర్లు నడిపిన వడ్డె మద్దిలేటికి 2వ బహుమతి రూ. 4,000లు, సిఐ సుబ్రమణ్యం చేతులమీదుగా అందజేయించారు. ఆలయ ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు అధికారులకు వారధిగా వార్త జాతీయ దినపత్రిక

: 16 వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త :

తెల్లవారకముందే ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలతో ప్రతిరోజు సంచలనంగా ప్రజలకు అధికారులకు రాజకీయ నాయకులకు వారధిగా సరికొత్త కథనాలతో ప్రజల ముంగిట ఉంటున్న తెలుగు జాతీయ వార్త దినపత్రిక అంటూ ఆత్మకూరు పురపాలక సంఘం 16వ వార్డు కౌన్సిలర్ విజయ్ చౌదరి అన్నారు బుధవారం పట్టణంలోని కేపి.ఎం లాడ్జిలో 2026 వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను ఆత్మకూరు వార్త ఆర్సి ఇన్చార్జి సగినేల రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజల కోసం 1994 సంవత్సరంలో వార్త దినపత్రికను ప్రారంభించి నేటికీ ప్రజల్లో వార్తా కథనాలతో ఎన్నో సంచలనాల కథనాలు కొత్త విశేషాలు వింతలు ప్రజలకు చూపిస్తూ రాజకీయ నాయకులకు అధికారులకు ప్రజా సమస్యలపై నిత్యం పత్రికా రూపంలో అందించడం జరుగుతుందని అన్నారు సంక్రాంతి పండగను పురస్కరించుకుంటున్న సందర్భంగా కర్నూలు యూనిట్. నంద్యాల జిల్లా యాజమాన్యాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు